05ATP23_05ATP23.qxd 23-04-2026 PM 10:27 Page 1



## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేసిన దృశ్యం, కార్యక్రమంలో పాల్గొన్న దాతలు

యాడికి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

యాడికి మండలం చింతలాయపల్లి పరిసర ప్రాంతాల్లో స్వయంభువుగా వెలసిన లక్ష్మీకొత్తవెంకటరమణస్వామి దేవస్థానంలో ధ్వజస్తంభప్రతిష్ఠ కార్య క్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గంగవరం ఫ్యామిలీ ఆధ్వర్యంలో శిథిలమైన ధ్వజస్తంభం స్థానంలో నూతన ధ్వజస్తంభం పునరుద్ధరించి ఇత్తడి కవచం తొడిగించారు. అలాగే మహాగణపతి, హనుమాన్, గరుడఅల్వార్, శంకు చక్ర నామాలు శ్రీవారిపాదాలు జయ విజయులు బలిపీఠము తులసి బృందావనము తదితర విగ్రహాలు ప్రతిష్ఠి 41 రోజులు పూర్తి కావడంతో మండల పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉచితంగా కళ్యాణం చేసుకొనుటకు రెండు రేకుల షెడ్లు కళ్యాణ కట్టలు కూడా ఏర్పాటు చేశారు. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ మంగళస్నానం పంచామృతాభిషేకం నూతన వస్త్రాల సమర్పణ హోమాది కార్యక్రమాలు ఆలయ అర్చకులు హరిస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాదాపు 300 మంది దాతలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు అల్పాహారం, విందు భోజనము ఏర్పాటు చేశారు. ఆలయంకు వచ్చే భక్తుల సౌకర్యార్థం వాహన సౌకర్యము ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన గంగవరం వంశస్థులైన చంద్రయ్యశెట్టి, శేఖర్, రాజేష్, శ్రీధర్, సురేష్, సత్యనారాయణ, ప్రసాద్, రాజా, రవి, వాసు, రాజేంద్ర, తదితరులను ఆలయ అర్చకులు హరిస్వామి సన్మానించారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవంపై ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆదేశాల మేరకు తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురం అర్బన్ హెల్త్ సెంటర్‌లో గురువారం వైద్యులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ ముష్కిన్‌హుల్‌హక్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా ప్రపంచ మలేరియా దినోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం శ్రీనివాసపురం వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు మలేరియా నివారణపై చైతన్యం కల్పించారు. అనంతరం జరిగిన సెక్టార్ సమావేశంలో ఏఎన్ఎంల ఎంఎఫ్-2 డైరీలను పరిశీలించి, నిర్దేశిత రక్త పూతలను తప్పనిసరిగా సేకరించి అర్బన్ హెల్త్ సెంటర్ ల్యాబ్‌కు పంపించాలని సూచించారు. ల్యాబ్‌ను పరిశీలించిన అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్ అబూబక్కర్‌కు అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. అలాగే ఎంఎస్-2 డైరీ, పెండెన్సీ చార్ట్, స్టాక్ రిజిస్టర్లను ఖచ్చితంగా నమోదు చేయాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నబిరసూల్, కమ్యూనిటీ హెల్త్ ఆర్గనైజర్ శంకర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకటేశ్వర్లు, అబూబక్కర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి

- రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ శివగంగాధర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ప్రజలు బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని తాడిపత్రి రూరల్ అప్‌గ్రేడ్ సిఐ శివగంగాధర్‌రెడ్డి సూచించారు. శ్రీరక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో గురువారం పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐ శివగంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. మహిళలకు చట్టం గురించి అవగాహన కల్పించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి వుండి తమ మొబైల్‌కు వచ్చే ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయరాదన్నారు. దానివల్ల తమ ఖాతాలో ఉన్న డబ్బులు కోల్పోయే అవకాశాలు ఉన్నాయన్నారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతూ ఉంటే తమకు సమాచారం అందిస్తే వాటిని అరికట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సిఐ తెలియజేశారు. అనంతరం బుగ్గ రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి జరిమానా విధించారు.

## వివాహ వేడుకకు హాజరైన వైసిపి నాయకులు



వివాహ వేడుకలో పాల్గొన్న రమేష్‌బాబు

యాడికి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరిదేవి కళ్యాణమండపంలో గురువారం జరిగిన దేరంగుల శివశంకర్ కుమారుని వివాహవేడుకకు యాడికి మండల వైసిపి సీనియర్ నాయకులు బాలా రమేష్‌బాబు హాజరై నూతన వధూవరులైన రాజేష్, నవ అమృతలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లమడి రామ్మూర్తి, మెడికల్ స్టోర్ ఆనంద్, పిన్నేపల్లి లక్ష్మిరెడ్డి, చిన్న నారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, పీట్ల శీన (డ్రైవర్) మోహన్, చౌడయ్య, రామాంజి, వెంకటేష్, కరుణాకర్, బాలరాం రెడ్డి, నాగేంద్ర, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం చోరీ

పుట్లూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పుట్లూరు మండలం అరకటవేముల గ్రామంలో పొత్తూరు రాజాకు చెందిన హోండా షైన్ ద్విచక్రవాహనాన్ని బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. రాత్రి సమయంలో ఆరు బయట వాహనాన్ని పార్కింగ్ చేసి ఉంచగా తెల్లారేసరికి చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపాడు. ద్విచక్రవాహనం చోరీపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జెసి



వధూవరులకు గిఫ్ట్ అందచేస్తున్న ఎమ్మెల్యే జెసి అశ్మిత్‌రెడ్డి

పెద్దవడుగూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పెద్దవడుగూరు మండలంలోని కోటకొండ ఆంజనేయస్వామి దేవస్థానం ఆవరణలో గురువారం జరిగిన వివాహంతో పాటు పెద్దవడుగూరు మండల కేంద్రంలోని జె.సి కళ్యాణమండపంలో జరిగిన వివాహానికి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## హజ్‌యాత్ర వెళుతున్న ఉపాధ్యాయునికి సన్మానం



హజ్‌యాత్ర వెళుతున్న ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

యాడికి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న ఇంతియాజ్ ముస్లింల పవిత్రమైన హజ్‌యాత్రకు వెళుతున్న సందర్భంగా గురువారం ప్రధానోపాధ్యాయుడు సీతారామాంజనేయులు ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాత్రలో భాగంగా 40 రోజులు మక్కాలో ఉంటున్నందున పవిత్రమైన ఆధ్యాత్మిక విషయాలను పెంపొందించుకోవడం ద్వారా సమాజానికి ఉపయోగపడే ఈ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రాజు, సాంబశివారెడ్డి, నాగరాజు, శేషాద్రి, చలపతి, నాయుడు, రాజు, స్వర్ణగంగా, ఫరీదా, జయలక్ష్మి, మంజులవాణి, శ్రీదేవి, సావిత్రి, లక్ష్మీకాంత, లలిత, రామచంద్ర, వేణుగోపాల్, పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని రైతు ఆత్మహత్య

పెద్దవడుగూరు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న బాలిరెడ్డి

పెద్దవడుగూరు మండలం భీమునిపల్లి గ్రామానికి చెందిన తుమ్మల బాలిరెడ్డి (38) గురువారం ఉదయం ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. బాలిరెడ్డి తల్లితండ్రుల పేరిట 7 ఎకరాల వ్యవసాయ భూమి వుంది. భార్యాభర్తలు కూలి పని చేస్తుండేవారు. గత నాలుగు సంవత్సరాల నుండి పంటలు సరిగా పండక, దాదాపు 10 లక్షలకు పైగా పంట పెట్టుబడులకు అప్పులు చేశాడన్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోవడంతో ఇదే క్రమంలో బాలిరెడ్డి మద్యానికి అలవాటు పడి ప్రతి రోజు మద్యం సేవిస్తూ ఉండేవాడన్నారు. అప్పులు తీర్చకపోతే అప్పులు తెచ్చిన వారి వద్ద మర్యాద పోతుందని ఊరిలో తల ఎత్తుకు తిరగలేమని తీవ్ర మనస్తాపం చెంది జీవితంపై విరక్తి చెంది ఇంటిలో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య తుమ్మల లత, కుమారుడు వున్నారు. మృతుని భార్య తుమ్మల లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కిడ్నాప్ కేసులో తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తి అరెస్ట్

తనకల్లు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



కిడ్నాప్ కేసులో అరెస్టు అయిన వ్యక్తి

తనకల్లు మండలం గందోడివారిపల్లికి చెందిన నరేష్, నయనిలను కిడ్నాప్ చేసి తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. 2019లో నరేష్, నయనిలను కోటపల్లి క్రాస్ కుమ్మరిల్లు వద్ద కిడ్నాప్ చేసి 3 లక్షలు డబ్బులు డిమాండ్ చేశారని నరేష్ పెద్దనాన్న రామచంద్ర తనకల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో తనకల్లు పోలీస్ స్టేషన్లో కిడ్నాప్ కేసు నమోదు అయింది. అప్పటి నుండి పోలీసుల కంటపడకుండా తప్పించుకు తిరుగుతున్న కర్ణాటక రాష్ట్రం బాగేపల్లికి చెందిన ముద్దాయి రమేష్ అలియాస్ బిల్లాను ఎస్ఐ దిలీప్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ నాగాసుబ్బయ్య, కానిస్టేబుల్ సుబ్బారాయుడులు టీమ్‌గా ఏర్పడి ముద్దాయి కర్ణాటక రాష్ట్రం చింతామణిలో ఉంటున్నాడని సమాచారం తెలుసుకుని గురువారం అతన్ని అరెస్ట్ చేసి కదిరి జెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపరచగా ముద్దాయిని కదిరి సబ్ జైలుకు పంపడమైంది. 2019 నుండి తప్పించుకొని తిరుగుతున్న ముద్దాయిని అరెస్ట్ చేయడం పట్ల సత్యసాయి జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్, కదిరి డిఎస్‌పి నారాయణస్వామి, కదిరి రూరల్ సిఐ నాగేంద్రలు తనకల్లు పోలీసులను అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన డాక్టర్ బత్తల హరిప్రసాద్



మాజీముఖ్యమంత్రి జగన్‌తో మాట్లాడుతున్న బత్తల హరి ప్రసాద్

కదిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కదిరి నియోజకవర్గం స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు, రాయదుర్గం నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ బత్తల హరిప్రసాద్ గురువారం పులివెందులలో మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో వైసీపీ జెండా రెపరెపలాడేలా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడండి కష్టపడిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కదిరి నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి గణేష్ ఆగ్రో ఏజెన్సీ ఎరువుల లైసెన్సు రద్దును ఖరీఫ్ వరకు పొడిగింపు

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఈ నెల 22 వ తేదిన వెబ్ లో శ్రీ సాయి గణేష్ ఆగ్రో ఏజెన్సీ ఎరువుల లైసెన్సు రద్దు పై జరిగిన విచారణలో వ్యవసాయ అధికారి తీసుకున్న చర్యలను వ్యవసాయ సంచాలకులు మనజీర్ జీలాని సామూన్ సమర్థిస్తూ శ్రీసాయి గణేష్ ఆగ్రో ఏజెన్సీ ఎరువు ల లైసెన్సు రద్దు ను ఖరీఫ్ వరకు పొడిగింపు చేశారు.

## ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ పై సూచనలు



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ శివరాముడు

ముదిగుబ్బ ఏప్రిల్ 23. ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు ముదిగుబ్బ సిఐ శివరాముడు డ్రైవింగ్ పైఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నడుపుతున్న ఆటో డ్రైవర్లను సుమారు పదుల సంఖ్యలో డ్రైవర్లను స్టేషన్ వద్దకు పిలిపించి డ్రైవింగ్ పై పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా సి ఐ.శివ రాముడు మాట్లాడుతూ ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లు ఇష్టానుసారంగా ఆటోలను అతివేగంగా ప్రయాణం చేయడం మరియు ఆటోకు పరిమితికి మించి ప్యాసింజర్లు వేసి నడపడం చట్టరీత్యా నేరమని ముఖ్యంగా ఆటో డ్రైవర్లు తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని డ్రైవర్లకు సూచించారు. డ్రైవర్ తప్పిదం వల్ల అనేకమంది ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని వారి ప్రాణాలతో పాటు మీ ప్రాణానికి కూడా ఇబ్బంది వచ్చే ప్రమాదం ఉన్నందున మీరు కూడామీకుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఆటోలను నడవాలని సూచించారు. అంతేకాకుండా మైనర్లు ఆటోలు నడపడం చట్టరీత్యా నేరమని కేవలం డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులు మాత్రమే ఆటోలను నడపాలని సూచించారు. ముఖ్యంగా డబ్బులకు ఆశపడి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు ఆటోలు పంపరాదని ఆయన తెలిపారు. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఆటోలను ఎక్కడపడితే అక్కడ ఆపకుండా రోడ్డుకు అడ్డంగా ఆటోలను ఇష్టానుసారంగా ఉంచరాదని డ్రైవర్లకు సూచించారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ కు అంతరాయం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## ఇష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు

- క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి
- బ్లూమూన్ పాఠశాలలో చైర్మన్ మంచి శివశంకర్



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థినీలు

విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న చైర్మన్ మంచి శివశంకర్

కదిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

ఇష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్ సూచించారు. గురువారం కదిరి రూరల్ మండలంలోని ఎర్రదొడ్డి సమీపంలోని బ్లూమూన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షనతో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్య ప్రాముఖ్యతను పూర్తి స్థాయిలో వివరించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఆధారపడి ఉందని, దేశ దశ, దిశ మార్చే శక్తి విద్యార్థులపై ఉందన్నారు. విద్యతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పిల్లలకు నేర్పించే విద్య ఒత్తిడి లేకుండా అందిస్తున్నామన్నారు. పిల్లల్లో దాగివున్న ప్రతిభను ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు గమనిస్తు ఉండాలన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని, క్రీడల్లో విద్యార్థులు రాష్ట్ర, రాష్ట్రస్థాయిలో రాణిచండం హర్షించ దగ్గ విషయమన్నారు. ఉన్నత స్థాయి విద్యను అభ్యసించే విద్యార్థులకు విద్య పరంగా అన్ని రకాల సహకారాలు అందిస్తామన్నారు. ప్రధానంగా పేద విద్యార్థులకు సహా సహకారాలు అందించడానికి, అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. గ్రామీణ స్థాయి పేద విద్యార్థులను గుర్తించి తనవంతుగా ఉచిత విద్యను అందించడానికి చొరవ తీసుకుంటున్నానన్నారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జూనియర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్, సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఆటపాటలతో అలరించిన చిన్నారులు :**

బ్లూమూన్ పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు వేసిన డ్యాన్సులకు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు.

## ముదిగుబ్బ పాత ఊరిలో కరెంటు సరఫరా అంతరాయం లేకుండా చూడండి

ముదిగుబ్బ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముదిగుబ్బ స్థానిక పాత ఊర్లో 24 గంటలు విద్యుత్ సరఫరా లో భాగంగా గత ఏడాది కాలంగా జరుగుతున్న ప్రత్యేక విద్యుత్తు లైన్ల పనులను వెంటనే పూర్తి చేసి పాత ఊరిలో విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని మండల సిపిఐ కార్యదర్శి కోరారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ముదిగుబ్బకు మూలస్థానం అయినటువంటి పాత ఊర్లో నాటినుండి నేటి వరకు విద్యుత్ అంతరాయం గ్రామీణ ప్రాంతాల్లో కంటే అధ్వానంగా ఉంటూ వస్తుంది అన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో చిన్నపాటి తుంపెర వర్షం వచ్చినా తరసు కరెంటు ట్రిప్ అవుతూ కరెంటు సరఫరాకు అంతరాయం జరుగుతోందన్నారు. వర్షాకాలంలో కరెంటు పాత ఊరికి తరచూ అంతరాయం ఏర్పడు తొండడంతో పాత ఊరు ప్రజలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. నేనే పద్యంలో గత్యంతరం లేక పాత ఊరు ప్రజలు రాత్రి 11 గంటలకు సమయంలో పెద్ద ఎత్తున పాత ఊరు ప్రజలు విద్యుత్ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై రాత్రి 11 గంటల సమయంలో బయట నుంచి నిరసన వ్యక్తం చేయడంతో ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పాత ఊరు ప్రజలకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసి కరెంటు సరఫరా అంతరాయం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. పాత ఊరికి 24 గంటలు కరెంటు సరఫరా ఇస్తామని హామీ ఇచ్చి పుట్టపర్తి నుండి పాముదుర్తికి వచ్చే కరెంటును ముదిగుబ్బ పాత ఊరికి ఏర్పాటు చేసి సరఫరా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని కొత్త లైన్ల పనులు ప్రారంభించారు. అయితే అవి నేటికీ పూర్తి కాకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంతో ఈ ఏడాది కూడా పాత ఊరి ప్రజలకు 24 గంటల కరెంటు అందుబాటులోకి వస్తుందో లేదోనని అపనమ్మకంతో గ్రామ ప్రజలు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కొత్తగా ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక లైన్ కరెంటు సరఫరా పనులలో వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని లేని పక్షంలో మరోసారి విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని శ్రీనివాసులు పేర్కొన్నారు

## ముగిసిన శిక్షణ కార్యక్రమాలు..

నల్లచెరువు ఏప్రిల్ 23, ప్రభాతవార్త



ట్రైనర్లను సన్మానించిన తాసిల్దార్ రవి నాయక్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జన గణనపై శిక్షణ కార్యక్రమం నేటితో పూర్తి అయినట్లు తాసిల్దార్ రవి నాయక్ తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని తాసిల్దార్ రవి నాయక్. పరిశీలించి. సర్వే విధానంలో పాటించవలసిన నియమాలు అనుసరించాల్సిన పద్ధతులు. తదితర అంశాలపై సచివాల సిబ్బందికి రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలు విషయాలపై అవగాహన కల్పించిన శిక్షణాధికారులను తాసిల్దార్ రవి నాయక్ చేతులు మీదుగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, సచివాలయసిబ్బంది తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది. మహిళా పోలీసులు. తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ I నందు పోషణ పక్వాడ కార్యక్రమం



పోషణ పక్వాడ కార్యక్రమంలో మాట్లాడుతున్న సూపర్వైజర్ జయమ్మ

నల్లచెరువు ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 1,నందు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు హాజరైనారు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార పదార్థాలు ఎగ్జిబిషన్ నిర్వహించారు ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు బాలింతలు, చిన్నారులు పోషక లోపాల వల్ల వచ్చు విధంగా వాటిపై నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన 15 రోజులపాటు పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించారని 0,3 సంవత్సరాల చిన్నారుల లో వచ్చు లోపాలను పౌష్టికాహారం తీసుకోవాలని మెదడు అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందువల్ల జింక్ ఫుడ్ కి ఆయిల్ పదార్థాలకు నిషేధించాలని ప్రతి అంగన్వాడి కేంద్రాలలో అందజేసే పోషక ఆహారాల ను తల్లి బిడ్డలకు తినిపించాలని పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన పిల్లలు తెలివైన వారు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త సరస్వతి, గర్భవతులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన ఎంపీడీఓ దివాకర్

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

అనంత రూరల్ మండలం కక్కలపల్లి గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్మికులు చేపడుతున్న ఇంటింటి తడి పొడి చెత్త సేకరణ పనులను ఎంపీడీఓ దివాకర్, కక్కలపల్లి క్లస్టర్, గ్రేడ్ 1, పంచాయతీ అభివృద్ధి అధికారి యు.హిద యాతుల్లాతో కలసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నివసించే ప్రతి ఇంటి నుంచి పంచాయతీ కార్మికులు ప్రతిరోజు వారి ఇంటి వద్దకు వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి అందులో నిలువ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పరిటాల శ్రీరామ్ తుపాకుల శంకరయ్య



వివాహ వేడుకలకు హాజరైన పరిటాల శ్రీరామ్ తుపాకుల శంకరయ్య.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా, తాడి మర్రి మండలం, చిల్లవారి పల్లి గ్రామానికి చెందిన గంగిరెడ్డి సదాశివరెడ్డి, నాగలక్ష్మి దేవి కుమార్తె శివ లక్ష్మీదేవి, చంద్రశేఖర్ రెడ్డి వివాహ కార్యక్రమం గురువారం నిర్వహించగా ఈ వివాహ కార్యక్రమానికి ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, రాప్తాడు నియోజకవర్గం బెస్తసేవ సంఘం ప్రధాన కార్యదర్శి, అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ టిడిపి నాయకుడు తుపాకుల శంకరయ్య, తాడిమర్రి మండల కన్వీనర్ రాము, టిడిపి నాయకులు హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కామరుపల్లిలో పీఎండిఎస్ మోడల్‌లో రైతు సాగు



రైతు సాగుచేసిన పొలమును పరిశీలిస్తున్న అధికారులు.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కామారుపల్లి గ్రామం లో పీఎండీఎస్ మోడల్ రైతు వెంకటేశులు పొలం లో సాగు చేశారు. ఈ పీఎండిఎస్ మోడల్ లో 25 రకాల విత్తనములు వర్షం రాకముందే విత్తనాలను వెదజల్లడం జరిగినది ఇవి వర్షం వచ్చిన తర్వాత బాగా మొలకెత్తి భూమిని పచ్చగా కప్పబడి ఉంటుంది దీని వలన వర్షం తక్కువగా ఉన్నా కూడా మంచి దిగుబడితో రైతు గిట్టుబాటు ధర కలిగి మంచి ఆదాయం కలుగును అని సహాయ వ్యవసాయ సంచాలకులు అనంతపురం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమాశంకర్ సుశీలమ్మ ఓబులపతి వ్యవసాయ విస్తరణ అధికారి భాగ్యశ్రీ రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పెళ్లికి సరుకులు అందజేత

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



సరుకులు అందజేస్తున్న దృశ్యం

ఈరోజు గరీబ్ క దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణానికి చెందిన ఆడపిల్ల పెళ్ళికి సరుకులు ఇవ్వడం జరిగింది గరీబ్ క ట్రస్ట్ ప్రెసిడెంట్ హాజీ జిలాన్ భాష మాట్లాడుతూ ఇచ్చిన దాతలకు మనసారా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, గవర్నమెంట్ ఖాజీ జావీద్ హుస్సేన్ ముఖ్యఅతిథిగా వచ్చి దువా చేసి ఈరోజు పెళ్లిళ్ల కు సరుకులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అలాగే చంద్రయాన్ ట్రస్ట్ చంద్రా అన్న ప్రతి పెళ్లికి తన తరఫు నుంచి 300 మందికి సరిపడా ప్లేట్లు గ్లాసులు స్వీట్ కపులు ఇవ్వడం జరిగింది. దాతలు ఇంకా అనేకమంది ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడెంట్ లాన్ భాష వైస్ ప్రెసిడెంట్ మసూద్ ట్రెజరర్ ఆకుల అబ్దుల్లా మెంబర్స్ పఠాన్ జిలాన్ మెకానిక్ అలీ. సిపిఐ చాంద్ భాషా తదితరులు పాల్గొన్నారు

06ATP27_06ATP27.qxd 23-04-2026 PM 10:27 Page 1



## జోరుగా సాగుతున్న జూదాలు

రామగిరి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలంలోని కర్ణాటక సరిహద్దు గ్రామాలైన తిమ్మాపురం, ఎంసీపల్లి, గరిమేకలపల్లి, శానగలకుంట గ్రామాల సమీపంలో జూదాలు జోరుగా జరుగుతున్నట్టు గ్రామస్తులు ద్వారా తెలిసింది. కర్ణాటక సరిహద్దు కావడంతో పేకాట ఆడేందుకు కర్ణాటక వాసులు వస్తున్నట్టు సమాచారం.ప్రతి గ్రామ సమీపంలో కూడా పేకాట స్థావరాలు ఏర్పాటు చేసుకుని వేలల్లో ఆట సాగిస్తున్నట్టు తెలిసింది. ఈ జూదపు ఆటలతో కొందరు కుటుంబాలు నాశనం అవుతుండగా చిన్న చిన్నదొంగతనాలు కూడా జరుగుతున్నట్టు తెలిసింది. ఇప్పటికే దీనిపై పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం అందించినా ఎలాంటి ప్రయోజనం లేదని స్థానికులు తెలిపారు. ఎప్పుడో ఒకసారి జూదపుకేంద్రాలపై పోలీసులు తూతూమంత్రంగా దాడులు చేసి మమ అనిపిస్తున్నారు. అయినా జూదాలు ఎక్కడ ఆపడం లేదు. కానగలకుంట సమీపంలో బిల్లులు ఆట వేల రూపాయిల్లో సాగుతోందని, సాయంత్రం అవ్వగానే సమీపగ్రామాల నుంచి జూదరులు అక్కడికి చేరుకుంటున్నారని చీకటి అయిన సెల్‌ఫోన్‌లు వేసుకుని ఆట కొనసాగిస్తున్నట్టు తెలిసింది. అదే విధంగా దుబ్బార్లపల్లి సమీపంలో కూడా పేకాట నిర్వహిస్తుండగా అక్కడికి కర్ణాటక నుంచి పెద్ద ఎత్తున జూదరులు వస్తున్నారని రూ.లక్షల్లో ఆట సాగుతున్నట్టు సమాచారం. ప్రతి గ్రామంలో నిర్వాహకులు జూదరుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్టు సమాచారం. ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రజల్లో పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

## టిడిపి కార్యాలయంలో వేడుకగా భగీరథ జయంతి

**గంగను భూమిమీదకు తెచ్చిన మహాతపస్వి భగీరథుడు**

**అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు**

పెనుకొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త



భగీరథ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం భగీరథ జయంతిని మంత్రి సవిత సూచనల మేరకు వేడుకగా జరుపుకున్నారు. టిడిపి శ్రేణులు మొదట భగీరథ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా భగీరథ మహర్షి జీవితాన్ని ఆయన గొప్పతనాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ భగీరథుడు ఇక్ష్వాకుల వంశానికి చెందిన మహనీయుడని,తన పూర్వీకుల ఆత్మలకు శాంతి చేకూర్చేందుకు గంగాదేవిని భూమికి తీసుకువచ్చిన మహా తపస్వి అతని,భగీరథుని పట్టుదల, సంకల్పబలం"భగీరథ ప్రయత్నం" అనే మాటగా ప్రాచుర్యం పొందినది అన్నారు.ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన ఆదర్శ రాజుగా చరిత్రలో నిలిచాడు. ఆయన జీవితం మనకు కష్టపడితే అసాధ్యం అనేది ఏదీ లేదని సందేశం ఇస్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ భగీరథుడు చూపిన దారిలో నడుస్తూ ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, రూరల్ మండల కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, నాయకులు మావటూరు గోపాల్, సోము శేఖర్,బిజెపి రామకృష్ణ, కౌన్సిలర్ హనుమంతు,త్రివేంద్ర నాయుడు,బాబుల్ రెడ్డి, ప్రభంజన్ స్వామి,పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం చెంద్రాయుడు,బోయ సోము, సలీం బాషా,షౌకత్,నజీర్, అమాన్ జనసేన శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి అండగా వైసిపి నాయకులు ..!

మడకశిర టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త



బలిజ రఘుపతికి ఆర్థిక సహాయాన్ని అందజేసిన వైకాపా నాయకులు

మడకశిర మండల పరిధిలోని మరువపల్లి గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్ఆర్సిపి కార్యకర్త కు జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు తిమ్మారెడ్డి 5,000 రూపాయలు బూత్ కన్వీనర్ దివాకర్ 2,000 రూపాయలు సహాయాన్ని మాజీ మండల కన్వీనర్ రామి రెడ్డి చేతుల మీదుగా వారు ఆర్థిక సహాయం అందజేశారు.గత కొద్ది రోజులుగా బలిజ రఘుపతి కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న వైసిపి పార్టీ నాయకులు తన సగృహంలోకి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఏ కష్టం వచ్చినా వైకాపా పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ రామిరెడ్డి,పంచాయతీ అధ్యక్షులు హరిప్రసాద్, మాజీ ఆయకట్టు ప్రెసిడెంట్ మల్లేశప్ప,జి హరి,బాలాజీ,గిరి,విజయ్ కుమార్,రవి,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూములు కౌలుకు వేలం

వజ్రకరూరు ఏప్రిల్23 ప్రభాతవార్త

మండలంలోని రాగులపాడు గ్రామంలో వెలసిన శ్రీ రామేశ్వర,అంజినేయ, అహోబిలేశ్వర స్వామి దేవస్థానములకు చెందిన భూములను గురువారం కౌలు నిమిత్తం వేలం నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ రాణి పర్యవేక్షణలో గ్రామ ప్రజల సమక్షంలోఒక సంవత్సరం కాలపరిమితికి అనగా 24042026నుండి 31032027 వరకు 45.51 ఎకరాల భూమిని బహిరంగవేలం నిర్వహించగా మొత్తం 3,27,500/ ఆదాయం వచ్చినట్లు ఈఓ అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. గత సంవత్సరం రూ. 3, 40,500లు ఆదాయం రాగా ఈ సంవత్సరం 13000/రూపాయలు ఆదాయం తగ్గినట్టు అయన తెలిపారు.

## భగీరథ జయంతి వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర సగర ,ఉప్పర కార్పొరేషన్ చైర్మన్



భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్

సోమందేపల్లి. ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని భగీరథ సర్కిల్ నందు రాష్ట్ర సగర ,ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ , సగర, ఉప్పర సోదరులు మధ్య భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భగీరథ మహర్షికి గజమాల వేసి"జై భగీరథ జై జై భగీరథ","ఉప్పరుల ఐక్యత వర్ధిల్లాలి".. అంటు నినాదాలు చేసి బాణాసంచా కాలుస్తూ కేకు కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం కర్నూల్ పట్టణంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ ఆధ్వర్యములో జరిగే రాష్ట్ర స్థాయి భగీరథ మహర్షి జయంతి వేడుకలకు 15 వాహనాలలో 100 మంది తరలివెళ్లినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ,రాష్ట్ర లైవ్ స్టాక్ డైరెక్టర్ యు జి వెంకటేష్,బెంగళూరు పారిశ్రామిక సి.యన్.రాము,సింగిల్ విండ్ ప్రెసిడెంట్ పూల వెంకటేష్,ఉప్పర బాబయ్యా,శంకర,కబాబ్ అంజి,రంగేపల్లి యర్రప్ప, శ్రీనివాసులు,శంకర,మేకలపల్లి మహేష్,పరిగి ఆదినారాయణప్ప, బ్రాహ్మణపల్లి నిర్మల,సురేష్, మాగేచెరువు తిమ్మయ్య, తదితరులు ఉన్నారు.... సోమందేపల్లి,పరిగి,రొద్ద మండలాల వారు భగీరథ జయంతికి కర్నూల్ కి తరలి వెళ్ళినారు.

## అన్నదాతల ఆనందమే కూటమి లక్ష్యం...!..

**చెరువులు నింపాలని ఆశయంతో కాలవ పనులకు శ్రీకారం....**

**మంత్రి, పరిటాల శ్రీరామ్ చొరవ...**

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 23, ప్రభాతవార్త




చెరువు కాలువలు పరిశీలిస్తున్న తెదేపా యువ నాయకులు పరిటాల శ్రీరామ్

అన్నదాతల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అన్ని చెరువులు ప్రగతి వైపు నడిపించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ధర్మవరం మండలం రావులచెరువు గ్రామ చెరువుకు సాగు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో కాలువలు పునరుద్ధరణకు యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ రావులచెరువు చెరువు, సంగాల చెరువు లను క్షేత్రస్థాయిలో స్థానిక తెలుగుదేశం నాయకుడు చెన్నారెడ్డితో పాటు నీటిపారుదల శాఖ అధికారులు, తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, భీమనేని విజయసారథి, స్థానిక తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కలిసి పరిశీలన చేశారు. రాష్ట్ర కుటుంబ ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్, ధర్మవరం తెలుగుదేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ చొరవతో కాలువ పనులు చేయడానికి శ్రీకారం చుట్టారు. ధర్మవరంచెరువునుంచి ఆరున్నర కిలోమీటర్లు కాలువను గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పునరుద్ధరణ పనులు కోసం రూ. తొమ్మిది లక్షలతో కాలు పనులు పూర్తి చేసి రావులచెరువు చెరువుకు నీటిని అందించాలని ప్రణాళికలు సిద్ధం చేసి పనులు చేయడానికి శ్రీకారం చుట్టారు. అదేవిధంగా బత్తలపల్లి మండలం సంగాల చెరువుకు చిత్రావతి నుంచి ఐదు కిలోమీటర్లు చొప్పున పనులు చేసి చెరువుకు నీటిని నింపుతామని నీటిపారుదల శాఖ డి ఈ గురు ప్రసాద్ వివరించారు. చెరువుల్లో పుష్కలంగా నీరు ఉంటే భూగర్భ జలాలు అడుగంటి పోకుండా పుష్కలంగా సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. కాలువ పనులు మంజూరు చేయించిన మంత్రి, పరిటాల శ్రీరామ్ కు స్థానికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



రావులచెరువు గ్రామ చెరువు

## సిబ్బంది లేక సచివాలయాలు వెలవెల



11:15 గంటలైన తెరవని సచివాలయం2

వజ్రకరూరు ఏప్రిల్23 ప్రభాతవార్త

సిబ్బంది లేకుండా విలువల సచివాలయాలు వెలవెలబోతున్న ఘటనలు మండల కేంద్రంలో చోటుచేసుకుంటున్నాయి. గురువారం ఉదయం 11:15 నిమిషాలైనా సచివాలయం2 తెరుచుకోలేదు. సచివాలయం 1 లో కేవలం ఒక ఉద్యోగి మాత్రమే విధులకు హాజరయ్యాడు. సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం ,వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వ్యవసాయ సహాయకులు, వీఆర్వో,మహిళ పోలీసు, ఎనర్జీ అసిస్టెంట్,. గ్రామ సర్వేయర్లులతో కలిపి పదిమంది సిబ్బంది విధులు నిర్వహించాల్సి ఉంటుంది. వీరిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఒకరి సెలవు పై వెళ్లగా మరొకరు రిజైన్ చేశారు మహిళా పోలీసులు జనగణ శిక్షణ కార్యక్రమంలో ఉన్నారు ఏఎన్ఎం లలో ఒకరు ప్రసూతి సెలవులపై వెళ్లగా, మరొకరు హాస్పిటల్లో ఉన్నారని తెలిపారు. ఒక ఒక వెల్ఫేర్ అసిస్టెంట్ సెలవు పై వెళ్లగా, మరొకరు శిక్షణకు వెళ్లారు. డిజిటల్ అసిస్టెంట్ ఒకరు పదోన్నతి పై వెళ్లారు మరొకరు లీవ్ లో ఉన్నారు పంచాయతీ కార్యదర్శులు ఇద్దరు సెలవుల్లో ఉన్నారు డిప్యూటేషన్ పై వెళ్లడంతో సచివాలయంలో సిబ్బందిలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయంగా అధికారులను నియమించకపోవడంతో వ్యవసాయ రుణాలనిమిత్తం వన్‌బి అడంగల్‌తీసుకోవడానికి వస్తున్నరైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కనీసం వారికి సమాచారం ఇచ్చే వారే కరవయ్యారు. ఉన్నతాధికారులు సచివాలయాలపై దృష్టి సారించి సిబ్బంది కొరత లేకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.



సచివాలయం 1లో హాజరైన ఉద్యోగి

## నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు..

**జూన్ 12న స్కూల్స్ పునః ప్రారంభం**

కొత్తచెరువు ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు మేరకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11వ తేదీ వరకు వేసవి సెలవులు అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి జి కృష్ణప్ప తెలిపారు జూన్ 12వ తేదీ పాఠశాలలు పునః ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు ఈ సంవత్సరం ఎండలు తీవ్రం ఎక్కువగాఉండటంవలన విద్యార్థులయొక్క భద్రతపై విద్యా శాఖ కీలక ఆదేశాలు జారీ చేసింది వేసవి సెలవుల్లో విద్యార్థులను చెరువులు వంకలు వాగులు ఎండలోఎక్కువగాతిరగకుండా జాగ్రత్తగాపడాలని తల్లిదండ్రులకు ఆదేశించారు ఎండలో తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల విద్యార్థులు బయటికి వెళ్లకుండా పలుసూచనలు సలహాలు తల్లిదండ్రులకు తెలియజేశారు అంతేకాకుండా వేసిన సెలవు రోజుల్లో ఏపాఠశాలలో పనిచేయకూడదని ఆదేశాలు జారీ చేశారు జూన్ 11 వ తేదీ వరకు వేసవి సెలవులను అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు పాటించాలని సూచించారు అలా పాటించని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## ధర్మవరంలో రైల్వేగేట్ల వద్ద గ్రీన్ మిస్ట్ ఏర్పాటుచేయండి



మున్సిపాలిటీ మేనేజర్ రాజేశ్వరిబాయికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐనాయకులు

ధర్మవరం, ఏప్రిల్23,ప్రభాతవార్త

వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉందని, ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు రైల్వేగేట్ల వద్ద నిల్చునే సమయంలో ఇబ్బందులు పడుతున్నారని కావున రైల్వేగేట్ల వద్ద గ్రీన్ మిస్ట్ ను ఏర్పాటుచేయాలని గురువారం మున్సిపాలిటీ మేనేజర్ రాజేశ్వరిబాయికి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ.జిల్లా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ... పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రైల్వేగేట్ల వద్ద గ్రీని మిస్ట్ ఏర్పాటుచేయాలన్నారు. అదే విధంగా కదిరిగేటు వద్దబ్రిడ్జి నిర్మాణ పనుల నేపథ్యంలో వాహనదారులకు, ప్రజలకు దుమ్ముదూళి కళ్లల్లోకి పడటం వల్ల ఆరోగ్యసమస్యలు వస్తాయని, ఇక్కడ ప్రతిరోజు నీటి ప్రవాహం చేసే విదంగా చూడాలని వినతిపత్రంలోకోరారు. వినతిపత్రం అందించినవారిలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమన్ శ్రీనాథ్, నాయకులు అఖిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి

పుట్టపర్తి(కలెక్టరేట్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త



భగీరథ మహర్షి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జెసి మోర్య భరద్వాజ్ తదితరులు

జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ , జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ , జిల్లా రెవెన్యూ అధికారి విజయసారధి, రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ లు పాల్గొని భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహర్షి సేవలను, ఆదర్శాలను వారు స్మరించుకున్నారు. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సామకోటి ఆదినారాయణ , జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి రాజేంద్ర కుమార్ రెడ్డి , సహాయ సంక్షేమాధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు, కులసంఘ నాయకులు, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాద బాధితుడికి 40 వేలు ఆర్థిక సహాయం చేసిన హెచ్ కె ఆర్

అమరాపురం ఏప్రిల్23 ప్రభాతవార్త



సహాయం చేసిన దృశ్యం

మండల పరిధిలోని వీరాపురం గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సురేష్ సోదరుడు రామంజి రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించి 40 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి గొప్ప మనసుతో తన ఉదారతను చాటుకున్నారు. ముఖ్యంగా ప్రస్తుతం రామాంజి యొక్క అడిగి తెలుసుకోవడంతో పాటు వైద్యఖర్చులకోసం ఆర్థిక సహాయాన్ని అందజేసిన వైకాపా నాయకుడు హాలుకూరు కాంతరాజుకు కుటుంబ సభ్యులు మీ రుణం తీర్చుకోలేనిదని మీరు చేసిన సహాయం ఎప్పటికీ మరువలేమని బీదరికంతో బాధపడుతున్న తమ కుటుంబానికి మీ సహాయం ఎంతో తోడ్పడిందని ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాధితుడు రామాంజి త్వరగా కోలుకోని ఆరోగ్యంగా ఉండాలని హాలుకూరు కాంతరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శినారాయణ, వైకాపా నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేలుబండ ప్రసాద్, ఉదగూరు తిప్పయ్య, రామచంద్రప్ప, తిమ్మన్న, నాగరాజు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించండి

**- నిస్వార్థ ఫౌండేషన్ ఉచిత శిక్షణ ముగింపు సభలో ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రవేశ పరీక్షల్లో రాణించి అందరూ సీట్లు సాధించాలని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ సూచించారు. నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని లయన్స్‌క్లబ్ స్టడీ, యోగా కేంద్రంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 70 మందికి 21 రోజులపాటు కొనసాగిన ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ తదితర ప్రవేశ పరీక్షల ఉచిత శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం నిస్వార్థ ఫౌండేషన్ ఛైర్మెన్ తాటికొండ వెంకట్ అధ్యక్షతనజరుగగా ఆయనతోపాటు మండలవిద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప, గీతాప్రచారసమితి వ్యవస్థాపకులు దివాకర్, బ్రహ్మకుమారి సమన్వయకర్త పుష్ప అక్క, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు టి.గణేష్‌బాబు, సాదు విక్రమ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వారం రోజుల్లో ఏపీఆర్‌జేసీ, పాలిసెట్ పరీక్షలు జరుగబోతున్నాయని ఎలాంటి తడబాటు లేకుండా పరీక్షలు బాగా రాసి అందరూ సీట్లు సాధించాలన్నారు. నిస్వార్థ ఫౌండేషన్ ఛైర్మెన్ తాటికొండ వెంకట్ మాట్లాడుతూ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించడానికి లయన్స్ క్లబ్ వేదికను అందించి సహకరించగా యోగా గురువు సునీత ప్రతిరోజూ కెరియర్ గైడెన్స్‌తోపాటు యోగ, కర్మయోగ, మానవ విలువలపై శిక్షణ ఇచ్చారన్నారు. దానధర్మ చారిటబుల్ ట్రస్టు విద్యార్థులకు మధ్యాన్న భోజనం అందించగా స్టడీ మెటీరియల్‌ను ఎస్.కె.రిక్రియేషన్ క్లబ్, శుద్ధ నీటిని పీజీఎస్ ఖాజా, ఇతరులు అనేక మంది సహకారం అందించారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, శ్రీవాణి, సునీత, లక్ష్మి, చంద్రమోహన్, పృధ్వి, మల్లేస్, నీలిమ, నరేష్, ఇందు, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.



ముగింపు కార్యక్రమంలో విద్యార్థుల డాన్స్

## ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

గుత్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో గురువారం సగర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరవీధి రాముల గుడి నుండి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ అవార్డు గ్రహీత లక్ష్మీప్రణతిని సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకప్ప, వేణుగోపాల్, తిరుపతయ్య, నాగరాజు, ప్రభాకర్, వేణు, గ్రానైట్ శివ, రమణ, నాగరాజు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సూర్యవంశ ఒడియ రాజుల సంఘం ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు.

## జీబీ హళ్లిలో జగద్గురు కర్తృ కరిబసవరాజేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

**- హాజరైన గవిమఠం ఉత్తరాధికారి, సహాయ కమీషనర్, సిబ్బంది**

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విగ్రహ ప్రతిష్టాపన అనంతరం పూజలు నిర్వహిస్తున్న గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి తదితరులు

కర్ణాటక రాష్ట్రంలోని చిత్రదుర్గం జిల్లాలోగల జీబీ హళ్లి (బూదెనహళ్లి) గ్రామంలోని ఉరవకొండ గవిమఠ సంస్థానంకు చెందిన శాఖా మఠంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం చైత్ర శుద్ధ సప్తమి గురువారం గవిమఠ సంస్థానం తొలి పీఠాధిపతి జగద్గురు కర్తృ కరిబసవరాజేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం నుంచి ప్రారంభమైన విగ్రహ ప్రతిష్టాపనోత్సవాల్లో భాగంగా ఉదయం నూతన ఆలయం శిఖర కలశ ప్రతిష్టాపన అనంతరం జగద్గురు కర్తృ కరిబసవరాజేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం నిర్వహించగా గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి జగద్గురు డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం జగద్గురు కర్తృ కరిబసవరాజేంద్రస్వామి విగ్రహానికి అభిషేకాలు, అలంకరణ, విశేష పూజలు నిర్వహించారు. రెండు రోజులపాటు హోమాలు తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల నడుమ కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మఠం అర్చకులు విరుపాక్షి, సిబ్బంది గోపినాథ్ పాల్గొన్నారు.



శిఖర కలశస్థాపన నిర్వహిస్తున్న దృశ్యం

## చట్టాన్ని అమలు చేయండి...ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించండి

**- కూలీలకు మౌలిక సదుపాయాలు కరువయ్యాయి... ఎముకలగుట్లపల్లి వద్ద కూలీలతో కమ్యూనిస్టులు**

**- ఉపాధి పనులను పరిశీలించిన...వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప**



కూలీలతో మాట్లాడుతున్న కమ్యూనిస్టు పార్టీ నేతలు

గోరంట్ల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలో ఎముకలగుట్లపల్లి వద్ద జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గురువారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు పెండింగ్ ఉన్న బిల్లులు చెల్లించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, గ్రామీణ ఉపాధి పథకం యధావిధిగా కొనసాగించాలన్నారు. అదేవిధంగా సిపిఐ మండల కార్యదర్శి నార్సింపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మండే ఎండలో ఉపాధి కూలీలు పనిచేస్తూ వడదెబ్బకు గురయ్యే ప్రమాదం వుంటుందని ఆయా ప్రాంతాల్లో కూలీలకు కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల వారి ఆరోగ్యం, ప్రాణ భద్రత ప్రమాదంలో పడుతుందన్నారు. ప్రధాన సమస్యలైన ఎన్ఎంఎంఎస్ ప్రోగ్రెస్ ఫోటోలు టైమింగ్ ఉదయం 8.30కి పెంచాలని, ఉపాధి కూలీలకు రావాల్సిన వేతనాలు తక్షణమే ఇవ్వాలని, పనిస్థలాల్లో తాగునీరు, నీడ కోసం టెంట్లు, మెడికల్ కిట్లు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే జిల్లా కలెక్టర్, పీడీ దృష్టికి కూడా ఈ విషయాలు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఉపాధి కూలీల ప్రాణ భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి గ్రామీణ ఉపాధి చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎండాకాలమంతా ఉపాధి కూలీల పనిస్థలాలను నిరంతరం పర్యవేక్షిస్తూ కూలీల ప్రాణాలు కాపాడే చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ కమిటీలు, మండల స్థాయిలో మండల కమిటీలు ఏర్పాటు చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడం జరుగుతోందన్నారు. కూలీల డిమాండ్ల సాధన కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కూలీల హక్కుల సాధన కోసం, వారి ప్రాణ రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా పనిచేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి మేట్లు రమణ, భాస్కర్, ఉపాధి కూలీలు లక్ష్మీదేవి, రమేష్, ఈశ్వరయ్య, భాస్కర్, పద్మావతి, వెంకటస్వామి, చాను లక్ష్మీనారాయణ, శివమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు సహించేది లేదు

**- ఓ యూట్యూబ్ ఛానల్‌పై డిఎస్‌పికి ఫిర్యాదు**

గుంతకల్లు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



డిఎస్‌పి శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై అసత్య ఆరోపణలు సహించేది లేదని టీడీపీ నాయకులు హెచ్చరించారు. గురువారం ఆ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో యూట్యూబ్ ఛానల్‌పై డిఎస్పి శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేపై యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు అసత్య ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేని వారు ఇలా చేస్తున్నారని విమర్శించారు. పోలీసులు నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి, న్యాయవాది హేమాద్రి, నాయకులు ఆమ్లెట్ మస్తాన్‌యాదవ్, మాజీ కౌన్సిలర్లు వై.సుధాకర్, అంజి, కేశప్ప,హనుమంతు, నాయకులు ఫజులు, తదితరులు ఉన్నారు.

## సూపర్ వాస్మోల్ తాగి వృద్ధురాలి ఆత్మహత్య...!

ధర్మవరం, ఏప్రిల్ 23,ప్రభాతవార్త

పట్టణంలోని పార్థసారదినగర్‌కు చెందిన చౌడమ్మ (77) సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది.వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు....పార్థసారథినగర్లో చౌడమ్మ ఆద్దెఇంటిలో ఉంటూ ఒంటరిగి జీవనంసాగించేది. ఈమెభర్త చిన్నకాటమయ్య కొన్నేళ్లక్రితమే మృతిచెందాడు. ఈమెకు ఒక కుమార్తె. నలుగురు కుమారులు ఉన్నారు. తనకు అందరు. ఉన్న ఎవరూ పట్టించుకోలేదని తీవ్ర మనస్థాపానికిగురై సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. చుట్టుపక్కల వారు గమనించి స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# తల్లి పోషకాహారం తీసుకుంటే... బిడ్డ ఆరోగ్యం సురక్షితం..!



పోషకాహారం పై అవగాహన కల్పిస్తున్న ఇన్చార్జి సిడిపిఓ జయంతి

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 23, ప్రభాతవార్త

తల్లి పోషకాహారం తీసుకుంటే పుట్టబోయే పిల్లలు శారీరక, మానసిక ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ జయంతి పేర్కొన్నారు. ధర్మవరం మండలం చిగిచెర్ల గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలో గురువారం ఎనిమిదవ పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా సిడిపిఓ జయంతి ఆధ్వర్యంలో పోషణపక్వాడ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ సీడీపీఓ మాట్లాడుతూ, పుట్టబోయే పిల్లల శారీరక మరియు మానసిక అభివృద్ధికి గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు,బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చునన్నారు. పోషకాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన, తెలివైన పిల్లలు జన్మిస్తారని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని అన్నారు. గర్భిణీలు సానుకూల ఆలోచనలు పెంపొందించుకోవాలని, మంచి సంగీతం వినడం, పుస్తకాలు చదవడం, యోగా,ధ్యానం వంటివాటికి సమయంకేటాయించడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని సూచించారు. అలాగే చిన్నారులు పెద్దలతో సమయం గడపడం ద్వారా కుటుంబ విలువలు, సంప్రదాయాలు అలవర్చుకుంటారని తెలిపారు. కథలువినడం, అనుభవాలను పంచుకోవడంద్వారా పిల్లల మానసిక అభివృద్ధి మెరుగుపడుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో సమయం గడపాలని, వారికి ఇంటివాతావరణంలో ప్రేమతోకూడిన మార్గదర్శనం ఇవ్వాలని సూచించారు. సాంప్రదాయ ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఫాస్ట్ ఫుడ్ మరియు జంక్ ఫుడ్ వినియోగం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు. పిల్లలకు వీలైనంత వరకు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని అందించాలని, అలాగే చిన్నారులను సెల్ ఫోన్ వినియోగానికి దూరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ ఎంపీడీవో షాషావలి మాట్లాడుతూ అంగన్వాడీ స్థాయిలో గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా వుందని తల్లిదండ్రులు అంగన్వాడీ పూర్తి చేసుకున్న పిల్లలందరిని తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. పిల్లల శారీరక మానసికంగా అభివృద్ధి కి పాటుపడుతున్న అంగన్వాడీ కార్యకర్తల సేవలు కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ పుష్పలత వైద్యురాలు, చిగిచెర్ల ఎంపీపీ ఉపాధ్యాయుడు భాస్కర్ రెడ్డి, టీడీపీ నాయకులు పార్థ మాట్లాడుతూ 36 సంవత్సరాల పిల్లలు అందరిని అంగన్వాడీ కి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిగిచెర్ల, రావులచెరువు సెక్టార్ సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా టిడిపి నాయకులు కృష్ణమూర్తియాదవ్ కవల పిల్లల నామకరణం

## ఆశీర్వదించిన మంత్రి భర్త టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు



నామకరణములో మంత్రి భర్త వెంకటేశ్వరరావు

పెనుకొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పట్టణంలోని టిడిపి నాయకులు 13వ వార్డు కమిటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, హేమావతి దంపతుల కవల పిల్లలు ( కుమారులు) నామకరణ కార్యక్రమం పట్టణంలోని సర్వశెట్టి ఫంక్షన్ హాల్ నందు బుధవారం వైభవంగా నిర్వహించి కవల కుమారులకు సద్గున్ మహదేవ్, శశాంక్ మహదేవ్లుగా నామకరణంచేశారు. ఈకార్యక్రమంలో కృష్ణమూర్తి తల్లిదండ్రులు సాయిప్రసాద్ దంపతులు పాల్గొని వేదపండితుల మంత్రోచ్చర ణలతో కవల పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ జౌలిశాఖ ల మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,రోద్దం జెడ్పిటిసి పద్మఅక్కులప్ప, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, మాజీ జెడ్పిటిసి నారాయణస్వామి, అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు, మాజీ మండల కన్వీనర్ చంద్రమోళి, సింగల్ విండో చైర్ పర్సన్ పోతిరెడ్డి, టిడిపి నాయకులు గుట్టూరు సూర్యనారాయణ, మాజీ సింగల్ సింగల్ విండో ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ రెడ్డి, కురుబవాండ్లపల్లి సోమశేఖర్, గొందిపల్లి సూర్యనారాయణరెడ్డి,టిడిపి నాయకులు త్రివేంద్రనాయుడు, బాబుల్రెడ్డి, కౌన్సిలర్గీతా హనుమంతు, సౌకత్,దాదు,తదితరులుహాజరై కృష్ణమూర్తి కవలకుమారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రభంజన్ స్వామిపులు, పులగూర శ్రీనివాసులు, బోయ నంజుండ, చెంద్రాయుడు సోము,మల్లికార్జున నాయకులు, కార్యకర్తలు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



రాష్ట యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,జడ్పిటిసి పద్మఅకులప్ప

# గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

వజ్రకరూరు ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలంలోని రాగులపాడు గ్రామంలో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల (బాలురు) నాలుగవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. నాలుగవ తరగతిలో 38 సీట్లు ఐదవ తరగతిలో 40 సీట్లు ఆరవ తరగతిలో 30 సీట్లు ఏడవ తరగతిలో 28 సీట్లు 8వ తరగతిలో 31 సీట్లు 9వ తరగతిలో 23 సీట్లు ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

# హార్డ్వేర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

కనేకల్లు ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మాజీ ఎమ్మెల్యే మెట్టు ని సన్మానిస్తున్న నాయకులు

కనేకల్ మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు నందు నూతనంగా ప్రారంభించిన శ్రీ ఆది సద్గురు ఫర్టిలైజర్ దుకాణము ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవింద్ రెడ్డికి వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి శాలువా కప్పి పూలమాలతోసన్మానించారు. ముందుగా ఉదయాన్నే కొనకొండ్ల ఆశ్రమం స్వామీజీ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం సద్గురు భజనలు చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రచ్చుమర్రి హల్లి నాగరాజు ఎంద్రకాయల వందరప్ప జిలాన్ బద్రీనాథ్ నాగిరెడ్డి పాల్గొన్నారు

# రూ.4.50 లక్షల నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ

## పనులను పరిశీలించిన టిడిపి నాయకులు



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

పెనుకొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

పట్టణంలోని పరిటాల రవి విగ్రహం సర్కిల్ వద్ద రూ.4.50 లక్షల నిధులతో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను, మంత్రి సూచనల మేరకు టిడిపి నాయకులు బుధవారం పరిశీలించారు. ఆ నిధులతో చేపట్టిన డ్రైనేజీ పనులు,సిసి టాప్ పనులు పూర్తికావడంతో సమస్యకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించిందినీ, పనులు పూర్తి అయిన సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు అక్కడికి వెళ్లి పనులను పరిశీలించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానిక వ్యాపారులు, బాటసారులు హర్షం వ్యక్తం చేసినట్లు కూటమి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు, త్రివేంద్ర, బాబుల్ రెడ్డి, బిజెపి రామకృష్ణ, టిడిపి దాదు, వగ్గప్పగారి హరి,షౌకత్,షమూన్, నజీర్, ప్రభంజన్, స్వామి,పులుగూర శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, చెంద్రాయుడు,ఈశ్వరయ్య , కొండాపురం శంకర, శ్రీనివాసులు , సలీం బాషా, అమాన్, ఇక్బాల్,బోయ సోము, మల్లికార్జున, షమీ,బిజెపి హనుమంతు టిడిపి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

సోమందేపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త



భగీరథ విగ్రహానికి పూలమాలలో వేసి నివాళులర్పిస్తున్న ఉప్పర, సగర కులస్తులు

మండల కేంద్రంలోని కొత్తపల్లి క్రాస్ భగీరథ సర్కిల్ ప్రాంతంలో భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు గురువారం సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగీరథుడు సేవా కార్యక్రమాలకు సాధించడంలో అతని అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బోర్ గోపాల్, మాజీ సింగల్ విండ్ అధ్యక్షులు కొల్లప్ప, అధ్యక్షులు రామచంద్ర, శనివారం, శ్రీ రంగప్ప, చంద్రప్ప, వివిధ కులస్తులు టిడిపి బాబా, జెసిబి మారుతి, వెంకటరమణ, లక్ష్మన్న, తదితరులు ఉన్నారు.

# ప్రమాదవ శాత్తు చెరువులో జారిపడి వృద్ధుడి మృతి...!

ధర్మవరం,ఏప్రిల్23,ప్రభాతవార్త



మృతిచెందిన కురుబ మాలగుండ్లయల్లయ్య

పట్టణంలోని శివానగర్కు చెందిన కురుబ మాలగుండ్ల మల్లయ్య (76) బుధవారం తెల్లవారుజామున చెరువులో ప్రమాదవ శాత్తు కాలుజారిపడి మృతిచెందాడు. వన్టౌన్ పోలీసులు తెలిపిన వివరాలమేరకు... యల్లయ్యకు తెల్లమచ్చలు ఉండటంతో అదే కాలనీవాసులు ప్రతి రోజు సూర్యోదయం కాకనే చెరువులో స్నానం చేసి పూజలు చేస్తే తెల్లమచ్చలు పోతాయని చెప్పారు. ఈ క్రమంలో మూడురోజుల పాటు చెరువు వద్ద స్నానం చేసి అక్కమ్మగార్లకు పూజలు చేశారు. బుధవారం తెల్లవారుజామున కూడాస్నానం చేయాలని మొదటి మరువ వద్దకు వెళ్లగా అక్కడ ప్రమాదవ శాత్తు కాలు జారిచెరువులోకి పడి మునిగిపోయి మృతిచెందాడు. గురువారం ఉదయం ధర్మవరం మొదటి మరువ వద్ద వెళ్తున్న స్థానికులు చెరువులో తేలాడుతున్న మృ తదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సం ఘటనస్థలానికి వచ్చి చెరువులో తేలాడుతున్న వృద్ధుడి మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించి మృతుడు వివరాలను తెలుసుకున్నారు. . ఆనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరంఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# పోషన్ పక్వాడ ప్రోగ్రాం.... సమాజ భాగస్వామ్యాన్ని పెంచింది

-గోరంట్లలో పోషన్ పక్వాడ ముగింపు కార్యక్రమం
-ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపిడిఓ కమలాబాయి, ఎంఈఓ జాన్ రెడ్డప్ప
-సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఒ

గోరంట్ల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

గోరంట్లలోని అంగన్వాడి కేంద్రం-1లో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో పోషన్ పక్వాడ ముగింపు కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిడిఓ కమలాబాయి, ఎంఈఓ జాన్ రెడ్డప్పలు హాజరయ్యారు. ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీ నుండి 22 వరకు జరిగిన కార్యక్రమాలను సమీక్ష నిర్వహించారు. ఈ 15 రోజులు పోషన్ పక్వాడ కార్యక్రమాలు బాగా జరిపి ప్రజలకు, తల్లిదండ్రులకు రోజు వారి అంశాలపై అవగాహన కల్పించి సమాజ భాగస్వామ్యాన్ని పెంచిన అంగన్వాడి కార్యకర్తలకు ప్రోత్సాహక బహుమతులు ముఖ్యఅతిథుల చేతుల మీదుగా అందచేశారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసుకొన్న విద్యార్థులకు ఎంపిడిఓ, ఎంఈఓ జాన్ రెడ్డప్ప చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందచేశారు. సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో 6 సంవత్సరాలు పూర్తి అయిన వారిని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లులకు సూచించారు. అలాగే ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు మౌలిక వసతులు, పౌష్టికాహారంతో పాటు ప్రీ స్కూల్ కార్యక్రమాల కోసం నిధులు కేటాయించి అంగన్వాడి కేంద్రాలను అభివృద్ధి చేస్తోందన్నారు. అందువలన 3 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని కోరారు. అలాగే గురువారం మహిళల స్పెషల్ ప్రోగ్రామ్ ఉన్నందున లబ్ధిదారులతో స్వీయ జనగణన ఆన్లైన్లో చేయించారు. గోరంట్ల మండలంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల ఎంపిడిఓ కమలాబాయి, మండల విద్యాధికారి జాన్ రెడ్డప్పలు కార్యకర్తలకు, తల్లిదండ్రులుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యాసాగర్, ఉపాధ్యాయురాలు నాగమణి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

# క్రీడా మైదానంలో లైటింగ్ సదుపాయానికి రూ.10వేలు విరాళం

- ప్రిన్సిపాల్, హెచ్ఎంకు అందించిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



హెచ్ఎం సత్యనారాయణకు చెక్ను అందిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో లైంటింగ్ సదుపాయం కల్పించ డానికిగాను ఉరవకొండ తాలుకా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం 10వేల రూపాయలు విరాళం అందించింది. క్రీడా మైదానం చుట్టూ లైటింగ్ సదుపాయం లేకపోవడంతో క్రీడల నిర్వహణ, ఈవినింగ్ వాకర్లు చీకట్లో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కళాశాల, పాఠశాల అధికారుల ద్వారా తెలుసుకున్న వారు లైటింగ్ సదుపాయం కల్పించడం కోసం బాలికల జూనియర్ కళాశాల ప్రిని స్పాల్ షాషావలి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణకు చెక్ను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప, కార్యదర్శి ఎన్.వెంకటస్వామి, అసోసియేషన్ సభ్యులు నజీర్సాబ్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.జగన్మోహన్రెడ్డిను కలిసిన యువనేత వై.ప్రణయ్రెడ్డి

- కొంతసేపు వివిధ రాజకీయ అంశాలపై ఆరా తీసిన జగన్

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డితో మాట్లాడుతున్న వై.ప్రణయ్రెడ్డి

వైఎస్సార్సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి ను యువనేత, వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం జోనల్ వర్కింగ్ ప్రసిడెంట్ వై.ప్రణయ్రెడ్డి కలిసారు. గురువారం ఉదయం వై.ఎస్.జగన్మోహన్రెడ్డి కర్నాటక రాష్ట్రం బెంగళూరు నగరంలో జక్కూర్ ఏరోడ్రోమ్కు రాగా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వై.ఎస్.జగన్మోహన్రెడ్డి క్షేమ సమాచారాలతోపాటు వివిధ రాజకీయ అంశాల గూర్చి వై.ప్రణయ్రెడ్డితో ఆరా తీసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

# ఉరవకొండలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

- ఉప్పర (సగర) సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



భగీరథ మహర్షి చిత్రపటానికి పూజలు నిర్వహించిన ఉప్పర (సగర) సంఘం సభ్యులు

దివి నుండి భువికి గంగను తీసుకొచ్చిన భగీరథ మహర్షి జయంతి వేడుకలు గురువారం ఉరవకొండ పట్టణంలో ఉప్పర (సగర) సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఉప్పర వీధిలో జరిగిన వేడుకల్లో భగీరథ మహర్షి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మిఠాయిలు పంచి పెట్టారు. మధ్యాన్నం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఉప్పర (సగర) సంఘం అధ్యక్షులు ధనుంజయ, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి రాజేష్, సహాయ కార్యదర్శి విజయ్కుమార్, కోశాధికారి ఎర్రిస్వామి, కార్యనిర్వహక సభ్యులు ఎర్రిస్వామి, భాస్కర్, రాము, బాలకృష్ణ, కాశీవిశ్వనాథ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఘనంగా షిరిడిసాయి మందిర వార్షికోత్సవ వేడుకలు

గుత్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



సాయినాథునికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో గురువారం షిరిడి సాయి దేవస్థానం మందిర 33వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి నాథునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు గావించారు. సాయినాథుడి మూలవిరాట్టుకు సుగంధ ద్రవ్యాలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం కాగడ హారతి తదితర పూజలు గావించారు. 108 కలశాలతో వేణుగోపాలస్వామి దేవస్థానం నుండి ఆలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తి కోటకు చెందిన ప్రభాకర్సింగ్, శ్రీదేవి దంపతులు సాయినాథునికి లక్ష రూపాయల విలువైన వెండికిరీటాన్ని దేవస్థానం కమిటీసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోదినాబాదులో తాగునీటిని పరిశీలించిన అధికారులు

గుంతకల్లు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



కాలనీవాసులతో మాట్లాడుతున్న అధికారులు

పట్టణంలోని 36వ వార్డు మోదినాబాదులో మున్సిపల్ అధికారులు గురువారం తాగునీటిని పరిశీలించారు. ఉదయం వదిలిన నీరు రంగు, వాసన వస్తున్నాయని కాలనీవాసులు అధికారుల దృష్టికి తెచ్చారు. స్పందించిన మున్సిపల్ ఇంజనీర్ ఇంతియాజ్అలీ, ఏఈ హరికృష్ణ వెంటనే కాలనీకి వెళ్లి రెసిడుయల్ క్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. నీటిలో ఎలాంటి హానికరమైన బ్యాక్టీరియా, ప్యాతోజెన్స్ లేవని ప్రజలు ఎలాంటి సందేహం లేకుండా నీటిని తాగవచ్చన్నారు. ప్రధానంగా నీటిలో సరిపడ క్లోరిన్, ఆలమ్ ఉన్నందున ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు.

# కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి దరఖాస్తులు

గుత్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని పిఎంశ్రీ కేంద్రీయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తెలిపారు.. కేవలం ఎస్టీ విభాగంలో 3,5,9,11 తరగతుల్లో ఉన్న ఖాళీల భర్తీకి మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. 24 నుండి 26వతేదీ ఆదివారం వరకు దరఖాస్తులను ఆఫ్లైన్ మోడ్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలని ఆయన సూచించారు.

# తొలిసారి ఉరవకొండలో నిర్వహిస్తున్న పాలిసెట్-2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ

ఉరవకొండ పట్టణంలో తొలిసారి నిర్వహిస్తున్న పాలిసెట్-2026 ప్రవేశ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్ననట్లు ఉరవకొండ పాలిటెక్నిక్ పాలిసెట్ కో ఆర్డినేటర్ కె.అశ్రిఫ్ అలీ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ పాలిసెట్ పరీక్ష ఈనెల 25వ తేదీన శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాన్నం ఒంటిగంట వరకు జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్షకై 503 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారన్నారు. విద్యార్థులు 9 గంటలలోపే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించమన్నారు. ప్రతి విద్యార్థి హాల్ టికెట్, హెచ్బీ లేదా 2బీ పెన్సిల్, బాల్ పాయింట్ పెన్ (బ్లూ లేదా బ్లాక్) తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. హాల్ టికెట్లు పొందని అభ్యర్థులు పాలిసెట్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్సైట్ ద్వారా పొందవచ్చన్నారు. పరీక్ష కేంద్రాలను హాల్ టికెట్ల సంఖ్య ప్రకారం కేటాయించడం జరిగిందన్నారు. హాల్ టికెట్ నంబర్ 5991001 నుండి 5991240 వరకు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కేంద్రంలో, 6001001 నుండి 6001263 వరకు ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రానికి కేటాయించడం జరిగిందని ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ వివరించారు.

# ఆశ్రమానికి గ్రానైట్తో...సుందరీకరణ

- తండ్రి జ్ఞాపకార్థం అనాధాశ్రమానికి గ్రానైట్ వితరణ

గోరంట్ల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విరాళాన్ని అందజేస్తున్న దాతలు

గోరంట్ల మండలం గుమ్మయ్యగారివల్లిలో వెలసిన మారెమ్మదేవి ఆలయం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న "అమ్మ అనాధ ఆశ్రమం"కు తమవంతు సాయం అందించడానికి దాతలు ముందుకు వస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనాధలకు ఆశ్రయం కల్పించే ఉద్దేశ్యంతో ఈ ఆశ్రమం నిర్మాణం చేపట్టినట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి తెలిపారు. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా కట్టకిందపల్లి గ్రామానికి చెందిన భువనగిరి శోభ వరప్రసాద్రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మయ్యగారిపల్లికి చెందిన వెంకటరెడ్డి జ్ఞాపకార్థం ఆశ్రమ నిర్మాణానికి అవసరమైన మొత్తం గ్రానైట్ను అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం దేవరాజ్స్వామి మాట్లాడుతూ అనాథలు, వృద్ధులకు సురక్షిత ఆశ్రయం కల్పించాలనే లక్ష్యంతో ఆశ్రమ నిర్మాణం దాతల సేవా భావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం దాతలను మారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి, ఆలయ కమిటీ సభ్యులు శాలువా పూలమాలలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజ్స్వామి, పుటక శంకర, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గోవులపై ఆ వృద్ధురాలికి ఎంత ప్రేమ

- గోశాలకు వరిగడ్డి అందజేసిన మారెమ్మదేవి భక్తురాలు

గోరంట్ల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



గోశాలకు గడ్డిని అందజేస్తున్న వృద్ధురాలు

గోరంట్ల మండలం గుమ్మయ్యగారివల్లిలో వెలసిన మారెమ్మదేవి ఆలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న గోశాలకు భక్తురాలు పి.అచ్చమ్మ తన వంతు సేవాభావంతో సహాయం అందజేశారు. మలసముద్రం గ్రామపంచాయతీ జక్కసముద్రం గ్రామానికి చెందిన ఆమె ఒక ట్రాక్టర్ వరిగడ్డిని గోశాలకు అందించారు. మారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గోశాల నిర్వహణ కొనసాగుతోంది. గోశాల నిర్వహణకు భక్తులు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. వరిగడ్డి అందజేసిన పి.అచ్చమ్మకు ట్రస్ట్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి, పుటక శంకర్, సాయినాథ్రెడ్డి, చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో టిడిపి నాయకులు రమేష్ గృహప్రవేశం

## పాల్గొన్న ఎంపీ పార్థసారథి,బిసివి అధ్యక్షులు శివరామకృష్ణ

పెనుకొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త



గృహప్రవేశ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి

మండల పరిధి లోని మునిమడుగు లో తెలుగుదేశం పార్టీ నాయకుడు రమేష్ అన్న గృహప్రవేశ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. గృహప్రవేశ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి, ఎంపీ బి కె అల్లుడు శశిభూషణ్ పటేల్ లు టిడిపి శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా రమేష్ దంపతులు ఎంపీ బీకే పార్థసారథి కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సత్యనారాయణస్వామినీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్ఛరణలతో ఎంపీ బి కె పార్థసారథిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ బికే పార్థసారథి రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, రమేష్ కుటుంబం దినదినాభివృద్ధి చెందాలని దీవిస్తున్నానన్నారు. ఎంపీ బీకే ని రమేష్ దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోరంట్ల అశ్వర్థ రెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు,పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు రవిశంకర్, గోనిపేట వెంకటేశులు, తలమర్ల మాజీ సర్పంచ్ కమ్మన్న, వరప్రసాద్, నాని, తదితరులు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులు జివిపి పాల్గొని రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ రమేష్ గృహప్రవేశ పూజలులో పాల్గొని రమేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి,రమేష్ కుటుంబం దినగనాభివృద్ధి చెందాలని సత్యనారాయణస్వామి ప్రార్థిస్తున్నానని తెలిపారు. అనంతరం రమేష్ ఇచ్చిన విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక బృందం చల్లపల్లి ఈశ్వర్, రామాంజనేయులు,రిటైర్డ్ విఆర్ఓ , మైనార్టీ వింగ్ ఆంద్రూస్, కోశాధికారి రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



గృహప్రవేశ శుభాకాంక్షలు తెలుపుతున్న బిసివి అధ్యక్షులు శివరామకృష్ణ

